జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 30-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 149 పేజీలు: 8 వెల : రూ.7


## అనుమతుల్లేకుండా..

# బాణసంచా విక్రయాలు

* లైసెన్సులు ఇవ్వకుండానే దుకాణాల ఏర్పాటు * అధికార పార్టీ నేతల అండదండలు
* షాపుల కేటాయింపుపై అధికారులపై ఒత్తిడి * ఇప్పటికే జిల్లాకు భారీ ఎత్తున బాణసంచా సామగ్రి * సీపన్నాయుడుపేటలో బాణసంచా స్వాధీనం



**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 29 (వార్త):** జిల్లా వ్యాప్తంగా 30 మండలాల పరిధిలో 94 బాణసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్‌లు మంజూరు చేసినప్పటికీ దరఖాస్తుదారులకు ఇంకా అనుమతులు ఇవ్వలేదు. అధికార పక్షానికి చెందిన కొందరు షాపులు తమకే వస్తాయన్న ధీమాతో లక్షలాది రూపాయల బాణసంచాను జిల్లాకు ముందుగానే వాహనాల ద్వారా తరలించి గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచారు. దుకాణాల ఏర్పాటుకు అనుమతులు రాకపోవడంతో కొందరు దొంగచాటున క్రాకర్స్‌ను అమ్మకాలు చేస్తున్నారు. బుధ, గురువారాల్లోనే క్రాకర్స్ విక్రయించగలమో లేదో అన్న అనుమానంతో ముందుగా రహస్యంగా విక్రయాలు చేస్తున్నారు. ఎక్కడ కూడా నిబంధనలు పాటించడం లేదు. గతంలో రెండు రోజులు ముందుగా షాపులు పెట్టుకునేందుకు అధికారులు అనుమతులు ఇచ్చేవారు. ఈసారి మాత్రం దీపావళి ఒక్కరోజు ఉండగానే షాపులకు అనుమతులు ఇస్తున్నారు. సీపన్నాయుడుపేటలో అనుమతుల్లేకుండా బాణసంచా విక్రయిస్తున్న వారిని టాస్క్‌ఫోర్సు పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున బాణసంచా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సామగ్రిని శ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులకు టాస్క్‌ఫోర్సు సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది అప్పగించారు. బాణసంచా విక్రయించాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి. అయితే సీపన్నాయుడుపేటకు చెందిన కొందరు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా మంగళవారం సాయంత్రం నుంచే జాతీయరహదారికి ఆనించి ఉన్న ఆలయం వెనుకభాగాన టెంట్ వేసి మరీ విక్రయాలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్సు సిబ్బంది సీపన్నాయుడుపేటకు వెళ్లి దాడి చేశారు. మొత్తం బాణసంచా సామగ్రిని స్వాధీనం చేసుకుని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

### 94 బాణసంచా దుకాణాలకు అనుమతి



కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరూ చేసు కునే పండుగ దీపావళి అని, ఈ పండగను ఆనం దంగా ఆహ్లాదకరంగా సంతోషంగా నిర్వహించు కోవా లని శ్రీకాకుళం జిల్లా అగ్నిమాపక శాఖ ప్రధాన అధికారి జె.మోహనరావు అన్నారు. ప్రమాద రహిత దీపావళి.. పర్యావరణ పరిరక్షణ రహిత దీపావళి తమ లక్ష్యమ న్నారు. మంగళవారం శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 30 మండలాల పరిధి లో 94బాణసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్‌లు మంజూరయ్యాయన్నారు.

## ఈదుపురంలోనే

# సీఎం చంద్రబాబు సభ

* ఇక్కడి నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం * ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 29 (వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో నవంబర్ ఒకటో తేదీన పర్యటించనున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించనున్నారు. ఈదుపురం పర్యటనకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆ గ్రామానికి చేరుకొని టెక్కలి ఆర్డీవోతో కలిసి, పలు వీధుల్లో పర్యటించారు. సభాస్థలి ప్రదేశాన్ని, గ్రామ పరిసరాలను మరోసారి పరిశీలించి పనులు జరుగుతున్న తీరును స్వయంగా పర్యవేక్షించారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచనలు చేశారు. ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిదారులు ఇంటికి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి మాట్లాడతారని ఆ రూట్ మ్యాప్, ఆయా ఇళ్ల వద్ద తీసుకోవలసిన చర్యలపై ఆయన స్థానిక యంత్రాంగంతో మాట్లాడారు. కలెక్టర్ తోపాటు స్థానిక రెవెన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# జనవరి 6న ఓటర్ల తుదిజాబితా



* సవరణల కోసం వచ్చేనెల 28 వరకు దరఖాస్తు చేయొచ్చు
* అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు
* జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు
* ఓటరు ముసాయిదా జాబితా విడుదల

**శ్రీకాకుళం, అక్టోబర్ 29 (వార్త):** జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా–2025 ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వీటిపై అభ్యంతరాలు ఏవైనా ఉంటే వాటిపై నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నామ న్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు బీఎల్వోలు ఇంటింటా సర్వే నిర్వహించారని, మృతులు, వలస ఓటర్ల తొలగింపుతో పాటు, 2025 జనవరి ఒకటో తేదీ నాటికి అర్హులైన వారి నుంచి కొత్తగా ఫారం-6 దరఖాస్తులు స్వీకరించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు మంగళవారం నుంచి నవంబర్ 28వ తేదీ వరకు గడువుగా ప్రకటించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ నవంబర్ 9, 10, 23, 24న ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణల నిమిత్తం దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. డిసెంబర్ 24వ తేదీ వరకు వచ్చిన వాటిపై విచారించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తామని, జనవరి 6న తుది జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ ఏడాది మే 13న వ్యాప్తంగా పోలింగ్ సాగింది. ఆ రోజున జిల్లాలో మొత్తం 18,59,910 మంది(పురుషులు– 9,22,442 – స్త్రీలు 9,37,329) ఓటర్లు ఉన్నారు. తాజాగా ప్రకటించిన ముసాయిదా జాబితా ప్రకారం ఆ సంఖ్య 18,77,426కి చేరింది. ఇందులో16240 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు. మిగతా వారిలో పురుషులు 9,30479 కాగా మహిళలు 9,46,817 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 16,338 మంది ఎక్కువ. మీరు కాకుండా ఇతరులు 130 మంది ఉన్నారు. ప్రస్తుతమున్న 2,358 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి మార్పు లేదు.

### 23న ముసాయిదా ఓటరు జాబితా విడుదల

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చేపట్టిన ఓటర్ల నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతుందని, వచ్చేనెల 23వ తేదీన ఉపాధ్యాయ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేస్తామని అన్నారు. ఆ తర్వాత కూడా దరఖాస్తు చేసుకునేందుకు డిసెంబర్ 8వ తేదీ ఆఖరని డిఆర్ఓ తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వైద్యకళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. విలేకరుల సమావేశంలో సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** నరసన్నపేట మండలంలోని నర్సింగ రాయుడుపేట వద్ద జరిగిన ప్రమాదంలో ఉర్లాంకు చెందిన పద్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఉర్లాం నుంచి ద్విచక్ర వాహనంపై లుకలాం వైపు వెళ్తుండగా నర్సింగరాయుడుపేట వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో పద్మ గాయపడ్డారు. ఆమె శ్రీకాకుళంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై ఆమె కుమారుడు లోకేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

## మూడు బాణసంచా దుకాణాలకు అనుమతి

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** నరసన్నపేటలో మూడు బాణసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చామని తహసీల్దార్ టి.సత్యనారాయణ సోమవారం తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో మందు గుండు సామగ్రి విక్రయానికి సంబంధించి మూడు దరఖాస్తులు వచ్చాయని ఆయన వివరించారు. ఈ మేరకు వాటిని విక్రయించేందుకు గాను ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా స్థలాన్ని పరిశీలించామన్నారు. అమ్మకాలలో నిబంధనలు పాటించాలన్నారు.

# టీడీపీ సభ్యత్వం తెలుగు జాతికి గౌరవం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పోలాకి, అక్టోబర్ 29(వార్త):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందడం జాతి గౌరవం కోసమేనని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం మండలంలో దీర్ఘాశి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపిని మరింత బలోపేతం చేస్తూ ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తారని అన్నారు.ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. దీపావళి పండగ నుంచి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయాలని నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, సూరపు నారాయణ దాసు, మాజీ సర్పంచ్ లు లుకలాపు రాంబాబు, పల్లి సూరిబాబు, ఎంపీటీసీ ప్రతినిధి గొండు మురళీకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మెండ శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని కట్టడాలపై చర్యలు తీసుకోండి

**పలాస, అక్టోబర్ 29(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో, అనుమతులు లేని బిల్డింగులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, పలాస మున్సిపాలిటీలో జి ప్లస్ టు భవనాల వరకు పర్మిషన్ ఉందని, మున్సిపాలిటీ అధికారులు టిపిఎస్ అనుమతి లేకుండా పెద్ద పెద్ద బవంతులు నిర్మిస్తున్నారని ఇంకా పెద్ద అపార్ట్మెంట్స్ అయితే మున్సిపాలిటీ అనుమతి లేకుండా మున్సిపాలిటీకి సంప్రదించకుండా సుడా అనుమతులు తీసుకుంటున్నారని తద్వారా మున్సిపాలిటీకి రావాల్సిన లక్షల ఆదాయం పోతుందని స్థానిక మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ ఆరోపించారు కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ సమావేశంలో చైర్మన్ బల్ల గిరిబాబు గారికి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా బల్ల గిరిబాబు మాట్లాడుతూ గత సంవత్సరం సుమారుగా 50 కేసులు బుక్ చేశామని చర్యలు తీసుకున్నామని, సిఫారసులు జారీ చేసి అనుమతి లేని బిల్డింగులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బలగిరి బాబు ఆదేశించారు మున్సిపల్ కౌన్సిలర్స్ తో పాటు వివిధ సంస్థల సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# వైద్య, రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**టెక్కలి, అక్టోబర్ 29(వార్త):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా టెక్కలిలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం, రక్తదానం కార్యక్రమానికి యువత నుంచి విశేష స్పందన లభించింది, మంగళవారం స్థానిక దుర్గ భవాని కళ్యాణ మండపంలో టెక్కలి డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టెక్కలి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ ఈ రక్తదాన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మనుషుల్లో మానవత్వాన్ని రేకెత్తించి, పోతున్న ప్రాణాలను కాపాడేదే రక్తదానమనిన్నారు. ఒకరు రక్తదానం చేస్తే ఆ రక్తం ముగ్గురు ప్రాణాలు కాపాడుతుందని యువతకు అవగాహన కల్పించారు, దీర్ఘకాలిక వ్యాధులు లేని 18 సంవత్సరాల నుండి 65 ఏళ్ల వరకు ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేయవచ్చునని తెలిపారు, అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని , దీంతో ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు, జెమ్స్ ఆసుపత్రి మోనటరింగ్ మేనేజర్ బొడ్డ చిన్నారావు ఆధ్వర్యంలో వైద్యులు అరుణ్, అమర్, గౌతమి, భార్గవి, అప్పలకొండ తో పాటు 28మంది సిబ్బంది రోగులను పరీక్షించారు, శిబిరంలో బి.పి, షుగర్, కళ్ళు, ఈసీజీ, టు డి ఎకో ,గుండె సంబంధిత వ్యాధులకు 250 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశామని, 65 యూనిట్ల వరకు రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాము, నౌపడ ఎస్సై నారాయణస్వామి , ఎసై 2 రమణారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాడిపంటలే దేశాభివృద్ధికి మార్గాలు

**పోలాకి, అక్టోబర్ 29(వార్త):** నాణ్యమైన పంటల ద్వారా ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని పాడి పంటలు దేశాభివృద్ధికి మార్గాలని పోలాకి మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి చిరంజీవి అన్నారు. సోమవారం ఉరజాం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. పంట దశ చేతికి అందిన సమయంలో పలు జాగ్రత్తలు రైతులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వెంకటేష్ అమ్మి నాయుడు సత్యం పలువురు రైతులు పాల్గొన్నారు.

## సరిహద్దులను గుర్తించాలి



**పలాస, అక్టోబర్ 29(వార్త):** పలాస మున్సిపాలిటీ, గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, కేటీ రోడ్ ను 80 ఫీట్ రోడ్డుగా విస్తరింపజేసింది. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రోడ్డు వెడల్పు చేసి సర్వ సుందరంగా తీర్చిదిద్దింది, దాని వెనుక అప్పలరాజు గారి కృషి ఎంతగా ఉంది, కానీ స్థానిక వ్యాపారులు రోడ్డు విస్తరణలో భాగంగా ఇదే చనువుగా భావించిన వ్యాపారులు రోడ్డుపైకీ వచ్చి వ్యాపారం చేస్తున్నారు. పక్క షాపు వారికి వ్యాపారానికి అంతరాయం కలిగిస్తూ ప్రతిరోజు కేటి రోడ్ లో ఏదో ఒకచోట గొడవ జరుగుతూనే ఉంది. స్థానిక మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే స్పందించి ముందుకొచ్చినవా షాపుల్ని కట్టడి చేసి వాళ్ళ హద్దుల్ని వాళ్ళకి గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యుత్ స్తంభానికి మరమ్మతులు



**పలాస, అక్టోబర్ 29(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీ రోడ్‌లో గల, కరెంటు స్తంభం చాలా రోజుల నుండి తుప్పు పట్టి ప్రమాదకర పరిస్థితిలో ఉంది, వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఎప్పుడు ఊగి పడిపోతుందని భయంతో వాహనదారులు ఉండే సమయంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ సమస్య వచ్చింది. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తొలగించి కొత్త ఫోల్ ఏర్పాటు చేశారు.

## విద్యార్థుల అభ్యాసన మెరుగుపడాలి


**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అభ్యాసం పట్ల మరింత మెళుకువలు తెలియజేసి మెరుగుపడేలా కృషి చేయాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు తెలిపారు. మంగళవారం జలుమూరు మండలం బావాజీపేటలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన పట్ల అడిగి తెలుసుకున్నారు. మెరుగైన అభ్యాసన అలవర్చుకునే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.



## ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిక్షణకు నరసన్నపేట విద్యార్థి

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థి పి.గణేష్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ శిక్షణకు ఎంపిక య్యారని ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత తెలిపారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని జలగాన్లో జరగనున్న శిక్షణకు ఎంపిక కావడం పట్ల విద్యార్థి గణేష్ను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా గణేష్ను స్థానిక కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.





## అపార్డ్‌ను వేగవంతం చేయండి

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అపార్డ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డిప్యూటీ విద్యాశాఖ అధికారి విజయ కుమారి తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక వెలుగు సమావేశ మందిరంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం పూర్తయితే విద్యార్థులకు సంబంధించి అన్ని పథకాలు వర్తింపజేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ దాలినాయుడు పాల్గొన్నారు.

## కరగాంలో 56 మందికి వైద్య పరీక్షలు



**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** నరసన్నపేట మండలం కరగాం పంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వైద్యాధికారి పి.శిరీష అన్నారు. మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ శిబిరాన్ని మంగళవారం చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నట్లుగా గుర్తించి శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని తెలిపారు.

## కొత్తూరులో నేడు 'ప్రజా దర్బార్'




**కొత్తూరు, అక్టోబర్ 29(వార్త):** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొత్తూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. కొత్తూరు మండల స్థాయిలో ఏవైనా సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే వాటిని ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకొని వాటికి సత్వరమే పరిష్కార మార్గం చూపించడమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశ్యం అని ఎంజీఆర్ తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు మండల స్థాయి అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొననున్నారు.

## ప్రాథమిక పాఠశాల వార్షిక తనిఖీ

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** నరసన్నపేట మండలం కోమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి పీ.దాలినాయుడు, వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఉండే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంను మెనూ ప్రకారం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భూ హక్కుల కోసమే సదస్సులు



**పోలాకి, అక్టోబర్ 29(వార్త):** భూ హక్కులు పరిరక్షించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం తలసముద్రం పంచాయతీ కొల్లివలస రెవెన్యూ గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడారు. భూ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నట్లు చెప్పారు. గతంలో భూమి ఎవరు పేరు మీద ఉందో తెలియని దుస్థితి నెలకొందని వాటిని సరి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు.భూములు రీ-సర్వే జరిగిన గ్రామాల్లో తప్పుగా నమోదు కాబడిన వాటిని సరి చేయుటకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సుల నిర్వహిస్తుందని చెప్పారు.గతంలో భూములు రీ సర్వే జరిగిన సమయంలో భూములు విస్తీర్ణం పరంగా తేడాలో ఉన్నచో వాటికి సంబంధించిన వాటిని సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న వాటికి కూడా పరిష్కారం అవుతాయని అన్నారు.అలాగే రీసర్వేలో తప్పుగా నమోదు కాబట్టి పేర్లను కూడా సరి చేయడం జరుగుతుందని రీసర్వేలో ఒకే రెవెన్యూ గ్రామ సంబంధించిన ఒకే వ్యక్తికి ఒకే ఖాతా కంటే ఎక్కువ ఖాతాలు ఇచ్చిన వాటిని ఒకే ఖాతాగా మార్చు చేయబడుతుందని అని అన్నారు.పట్టాదారుడు ఎవరైనా మరణించినచో వారి యొక్క భూమిని వారు వారసులకు సరైన ఆధారాలతో మార్పు చేయబడుతుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ 17 రకాలు సర్వేలో తప్పులు ఉన్నట్లు గుర్తించమని అందుకు నాలుగు రకాలుగా లోపాలను సరి చేయుటకు అవకాశం కలిగి ఉన్నట్లు చెప్పారు.225 మంది రైతులకు 195 ఎకరాలు జిరాయితి పొలం ఉన్నట్లు చెప్పారు.భూ సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూరపు నారాయణదాసు, బైరి భాస్కరరావు, మండల సర్వేయర్ ఎన్వి రమణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, మాజీ సర్పంచులు ప్రగడ సూరిబాబు, భావన ప్రసాదరావు, లుకలాపు రాంబాబు , పోతల రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు బైరి మంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై.. విచారణ చేయించండి

**కొత్తూరు, అక్టోబర్ 29(వార్త):** మెట్టూరు బిట్ -1 ఆర్ ఆర్ కాలనీ కి చెందిన కొంతమంది నిర్వాసితులు చేసిన అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలని వైస్సార్సీపీ నాయకుడు బూర్లె శ్రీనివాసరావు మరియు ఎస్. బాలరాజు సోమవారం నాడు టెక్కలి ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. హిరమండలం లోని బర్రిపేటలో కొత్తూరు మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇళ్ల స్థలాలు, యూత్ ప్యాకేజీ లలో అక్రమాలకు పాల్పడినట్టు ఈ యొక్క ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమాలపై గత నెల సెప్టెంబర్ 23 న జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికారు లకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా ఈ అక్రమాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిలో అధికార టిడిపి పార్టీకి చెందిన వారు కొంతమంది తనపై ఈనెల 5వ తేదీన అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేశారని శ్రీనివాస రావు తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా నాపై చేసిన ఫిర్యాదు పై వెంటనే విచారణ చేపట్టారు. అన్ని ఆధారాలతో తను ఫిర్యాదు చేసిన అక్రమార్కులపై ఇప్పటివరకు ఎటువంటి విచారణ చేయకపోవడం చాలా అన్యాయమని శ్రీనివాసరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఆదమరిస్తే .. అంతే ..!

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** సారవకోట మండలం అంగురు సచివాలయానికి ఎదురుగా మురుగు నీటి కాలువపై ఉన్న పలక విరిగి పోవడంతో ప్రమాదకరంగా ఉంది. జాతీయ రహదారి నిర్మాణ పనులు జరిగే సమయంలో గ్రామాల్లో మురుగు నీటి కాలువలు నిర్మాణం చేపట్టారు. అయితే ఈ నిర్మాణాలలో నాణ్యత లేకపోవడంతో కాలువపై వేసిన పలకలు ఎక్కడికక్కడే విరిగిపోయాయి. అయితే ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** జలుమూరు మండలం లింగాన్నాయుడుపేట గ్రామానికి చెందిన ధర్మాన భాను ప్రసాద అనారోగ్యంతో బారిన పడడంతో వైద్య ఖర్చుల నిమత్తం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఈమేరకు రూ.1,77,637ల చెక్కును ఆయనకు ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# భావనపాడు తీరాన్ని పరిశీలించిన సీఐసీఈఎఫ్ డీడీ



**సంతబొమ్మాళి, అక్టోబర్ 29 (వార్త) :** భావనపాడు తీర ప్రాంతాన్ని బెంగళూరుకు చెందిన కేంద్ర ప్రభుత్వ తీర ప్రాంత ఇంజనీర్ సంస్థ (సిఐసిఈఎఫ్) డిప్యూటీ డైరెక్టర్ ఎం.బి.బెలియప్ప మంగళవారం పరిశీలించారు. మత్స్యకారులతో బోటు లో ప్రయాణించి ఫిషింగ్ హార్బర్ ప్రతిపాదిత స్థలాన్ని, సముద్ర ముఖద్వారం వద్ద మేటలు వేసిన ఇసుక దిబ్బలను, ముఖ ద్వారానికి ఇరువైపులా ఉన్న క్రిక్ వాల్ ను పరిశీలించారు. ఇసుక మేటలను శాస్త్రీయంగా పరిష్కరించే నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. త్వరలోనే భావనపాడు జెట్టికి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. మత్స్య శాఖ జేడీ పివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాధ్య సాధ్యులపై పరిశీలనకు బెంగళూరు నుంచి సిఐసిఈఎఫ్ సంస్థ వచ్చిందని అన్నారు. అంతకుముందు మత్స్యకార నాయకులు మాట్లాడుతూ సముద్ర ముఖ ద్వారం వద్ద ఇసుక మేటలు వేయడం వల్ల వేట నిషేధిత కాలం నుండి ఇప్పటివరకు వేటసాగక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. వేట సాగక పోవడంతో వలస బాట పట్టారని,వెంటనే ఇసుక మేటలు తొలగించి సమస్య పరిష్కరించాలని, మత్స్యకారులకు శాశ్వతంగా జీవనోపాధి దొరికే ఫిషింగ్ హార్బర్ నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి సత్యనారాయణ, టెక్కలి ఎఫ్డిఓ ధర్మరాజు పాత్రో, స్థానిక సర్పంచ్ బి .మోహన్ రెడ్డి, మత్స్యకార సొసైటీ సంఘ అధ్యక్షుడు గోరకల ఆదినారాయణ, మత్స్యకార నాయకులు సైన గురువులు, కారాడ పోతయ్య, కారాడ చిన్నబాబు, కారాడ మురళి, తులసీదాస్, అడ్ల రాజేష్, సురాడ రాజారావు, అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** గతంలో నిర్వహించిన సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం జరిగిందని తహశీల్దార్ టి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండలం సుందరాపురం పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన పాస్ పుస్తకాలలో పేర్లు తప్పులు వచ్చాయని, అలాగే విస్తీర్ణంలో కూడా మార్పులు ఉన్నట్లుగా గుర్తించి సరి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న రెవెన్యూ గ్రామసభలలో భాగంగా రీ సర్వేలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం సారవకోట మండలం కురిడింగి రెవెన్యూ గ్రామంలో గ్రామ సభను ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన సమగ్ర భూ సర్వే లో భాగంగా కొన్ని లోటుపాట్లు ఉన్నాయని వాటిని సరిదిద్దేందుకే నేడు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యార్థికి 'స్పందన' సాయం



**సంతబొమ్మాళి, అక్టోబర్ 29 (వార్త) :** ఐతం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఒక పేదింటి విద్యార్థి కి తన ఉన్నత చదువు కోసం పూర్తిగా భరోసా కల్పించి సాయం అందించింది 'స్పందన ఫౌండేషన్'. ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఇజ్జన జోషి కుమార్ అనే పేద విద్యార్థి దీన గాథ స్పందన ఫౌండేషన్ దృష్టిలో పడింది. తను హాస్టల్ లో వుండటానికి బయట ఒక సెంటర్ లో రోజుకి 70 రూపాయలు చొప్పున ట్యూషన్ చెప్పి నెట్టుకొస్తున్నాడు. బిల్డింగ్ ఫీజు కట్టమని స్పందన ఫౌండేషన్‌ను వేడుకోగా ఫీజు మొత్తాన్ని దాతల నుండి సేకరించి అందజేసి ఫైనల్ ఇయర్ ఫీజు కూడా కడతామని భరోసా ఇచ్చింది. రెండవ సంవత్సర ఫీజు 13 వేలు , ఇప్పుడు 15వేలు ఫైనల్ ఇయర్ ఫీజు 17 వేలు మొత్తం 50 వేలు ఫీజు భరిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు షణ్ముఖ రావు, ఉపాధ్యక్షులు సర్పంచ్ భూషణ్ రెడ్డి తెలియజేసారు. అలాగే కోర్సు పూర్తి అయ్యేంతవరకు నెలకు సరిపడా భత్యం సమకూరు స్తున్నట్లు దుంప చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సింహాచలం, నాగరాజు పాల్గొన్నారు.



## ఓటర్ నమోదుకు నోటిఫికేషన్ విడుదల

**జలుమూరు, అక్టోబర్ 29(వార్త):** కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తహశీల్దార్ టి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన నోటిఫికేషనన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 6, 2025లోగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు బిఎల్వోలను సిద్ధం చేశామని పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం




**సంతబొమ్మాళి, అక్టోబర్ 29 (వార్త) :** ఇజ్జువరం గ్రామంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఫణిమాధవి ఆధ్వర్యంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన జీవన విధానంలో ఆయుర్వేదంతో ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటుందని తెలిపారు. ఈ విధానంలో అనేక రకమైన మొండి వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుందని కావున అందరూ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 38 మంది పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకొని వారికి కావలసిన మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఓ పద్మావతి, ఆయుష్ యోగ శిక్షకులు చంద్రశేఖర్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదులో ముందుండాలి



**మెళియాపుట్టి, అక్టోబర్ 29 (వార్త):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ముందుండాలని మాజీ మండలధ్యక్షులు, గిరి జన సంఘ నాయకులు బైరసింగి లక్ష్మీనారాయణ అన్నారు. పడ్డ గ్రామాన్ని ఆయన మంగళవారం సందర్శించి గ్రామస్తులతో సభ్యత్వ నమోదు ప్రక్రియపై మాట్లాడారు. సభ్యులుగా చేరితే 5 లక్షల వరకు ప్రమాద బీమా ఉందని, ప్రతి ఒక్కరూ చేరాలని కోరారు. యువత అధ్యక్షుడు బస్వ పరమేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపితోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని, యువకులు ముందుకు వచ్చి టిడిపి సభ్యత్వాన్ని పొందాలన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**పాతపట్నం, అక్టోబర్ 29(వార్త):** ఆల్ ఆంధ్ర బోర్డర్ పాతపట్నం వద్ద ఎస్ఐ బి.లావణ్య ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. వాహనాలకు తప్పనిసరిగా హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు అమర్చాలని వాహన యజమానులకు సూచించారు.



## నేడు అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్



పలాస, అక్టోబర్ 29 (వార్త): పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో పురపాలక సంఘం పరిధిలో గల ఆర్కే పురం లేఅవుట్, బొడ్డపాడు లేఅవుట్, తర్లకోట లేఅవుట్‌లలో గల లబ్ధిదారులు వారి గృహ నిర్మాణంలో గల సమస్యలను ఈ గ్రీవెన్స్‌లో తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గృహ లబ్ధిదారులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



వంగర, అక్టోబర్ 29 (వార్త): తక్కువ పెట్టు బడితో, ఎక్కువ లాభాలు పొందే పంటలపై రైతులు దృష్టి సారించాలని వీటిపై అవసరమైన సలహాలు సూచనలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించటానికే ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపట్టిందని మండల వ్యవసాయాధికారి తట్టి కోట కన్నబాబు అన్నారు. ఈ మండలంలోని వీవీఆర్ పేట, రాజుల గుమ్మడ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. లాభసాటి వ్యవసాయంపై పలు సూచనలు సలహాలు అందించారు. ప్రతి మండలంలో వారానికి నాలుగు గ్రామాలు చొప్పున మంగళవారం, బుధవారం రైతులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పంటలపై పురుగు మందుల పిచికారి విధానాన్ని తదితర అంశాలను వివరించారు. వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పట్టు, పరిశ్రమ, సేంద్రియ, మార్కెటింగ్ శాఖల అధికారులు పొలంబాట పట్టే దిశగా ప్రభుత్వం సంకల్పించిందని అంతే కాకుండా ఆధునిక పంటలపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టడంతో పాటుగా సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నదాతలను కలిసి సాగు కష్టాలు తెలుసుకుని నూతన దిగుబడులపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్, రబీ సాగుల్లో నాలుగు నెలల వంతున పొలం పిలుస్తోంది నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. పచ్చి రొట్ట ఎరువులు ప్రాధాన్యత వివిధ స్కీములు గురించి ఇతర అధికారులు పరిశీలించారు. అనంతరం యంత్ర పరికరాలు ప్రకృతి వ్యవసాయ సంబంధిత రసాయనాలు మొదలైనవాటిని వాడే విధానాన్ని వివరించారు. ఇందులో విఏఏలు, రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను నిలుపు చేయండి

### తహశీల్దార్‌కు వంగర గ్రామస్థులు ఫిర్యాదు

వంగర, అక్టోబర్ 29 (వార్త): వంగర మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 272/2లో అక్రమ నిర్మాణాలు చేప ట్టారని, ఆ స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా చూడాలని తహశ ల్దార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మంగళవారం తహశీల్దార్ డి.ధర్మ రాజుకు వంగర గ్రామానికి చెందిన కడగల సత్యం నాయుడు, రౌతు పార్వతి, కారు అప్పల స్వామి, తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తహశీల్దార్ డి.ధర్మ రాజును సంప్రదించగా సర్వే నంబర్ 272/2లో గలది ప్రభుత్వ స్థలమని సర్పంచ్ ప్రతినిది కనగల పారినాయుడు తదితరులు ఫిర్యాదు మేరకు ఆ స్థలాన్ని సర్వే చేయిస్తానని, ఆ సర్వే నంబర్‌లో ఎంత లాండ్ ఉన్నది, మొత్తం సర్వేలో తేల్చి అది ప్రభుత్వ స్థలం ఎంతున్నది తేల్చి, ఆ స్థలం ప్రభుత్వానిదే అయితే వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ స్థలాలపై ఎవరికి హక్కు ఉండదని, ప్రభుత్వ స్థలాలపై అక్రమ నిర్మాణాలు జరిపినట్లైతే తొలగిస్తామని తహశీల్దార్ ధర్మరాజు తెలిపారు.

## బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించాలి

పలాస, అక్టోబర్ 29 (వార్త): పలాస కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మించాలని భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలో రిస్క్యూ ఇంచారు. దీనిలో భాగంగా వివిధ వ్యాపార సముదాయాలు, మెకానిక్ షాప్‌లు, వెల్డింగ్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు పిల్లలతో పని చేయించడం నేరమని అలా చేయించినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని లేబర్ ఆఫీసర్ మట్ట విజయకుమార్ వివరించడం జరిగింది. ఈ రిస్క్యూ ప్రోగ్రాంలో లేబర్ ఆఫీసర్ మట్ట విజయకుమార్, సీఆర్‌ఎంటీ ఉర్మ్లాన అప్పలరాజు, చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్ నుంచి ఎం.సునీత, బ్రెడ్స్ ఎన్జీఓ నుంచి స్వాతి పాల్గొన్నారు.

## 'తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాల్సిందే'

### మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

సీతంపేట, అక్టోబర్ 29 (వార్త): తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాల్సిందేనని మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో మన్యం జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందితో అన్నారు. తాగు నీటికి మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు.



## వైయస్సార్ చేయూత కోసం

# ఎదురుచూపులు



వంగర, అక్టోబర్ 29 (వార్త): గత వైసిపి పాలనలో కొందరికి వైయస్సార్ చేయూత పథకం వర్తించింది. ఇంకొందరికి ఈ పథకం వర్తించలేదు. అలాంటి లబ్ధిదారులు ఇప్పటి కూటమి పాలన ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నప్పటికీ ఇంకొందరికి చేయూత నిధులు అందక మహిళలు ఎదురు చూస్తున్నారు. వైసిపి పాలనలో కొన్ని నిధులు అప్పట్లో ఈ స్కీం కొరకు మంజూరు చేశారు. మంజూరు చేయబడిన నిధులు కొందరికి వర్తించాయి.

ఇంకొందరికి ఈ డబ్బులు పడలేదు. ఇలాంటి లబ్ధిదారులు మగ్గూరు గ్రామ పంచాయతీలో చాలా మేరకు ఎదురుచూస్తున్నారు. ఈ గ్రామంలోనే కాకుండా మండ లంలోని పలు గ్రామాల్లో మహిళలు వైయస్సార్ చేయూత డబ్బులు పడకపోవడంతో వేయి కళ్ళతో ఎప్పుడెప్పుడా అని ప్రతిరోజు వారి ఎకౌంట్లలో చెక్ చేస్తున్నారు. అయినప్పటికీ ఇంతవరకు ఇప్పటి ప్రభుత్వం మిగిలిన వారికి నిధులు విడుదల చేయకపోవడంతో మహిళలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు కల్పించుకొని వైయస్సార్ చేయూత నిధులు మంజూరుకు కృషి చేసి, అందరి మహిళలకు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## నేడు పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం

పలాస, అక్టోబర్ 29 (వార్త): పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జేమ్స్ ఆసుపత్రి రాగోలు వారిచే బుధవారం మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 10.00 గంటల నుండి పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జేమ్స్ ఆసుపత్రి రాగోలు వారిచే మెగా రక్త దాన శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

బుధవారం 30 అక్టోబర్ 2024



## క్రీడల్లో రాణిస్తే మరింత ఉన్నత శిఖరాలకు



**శ్రీకాకుళం, అక్టోబర్ 29(వార్త):** క్రీడలలో మరింత రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఐఐఐటి డైరెక్టర్ కె.వి.జి ధన బాలాజీ అన్నారు. తొమ్మిదో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఇంటర్ జిల్లా బాల్ బ్యాడ్మిం టన్ ఛాంపియన్‌షిప్ పాల్గొని మూడవ స్థానం కైవసం చేసుకున్న పియుసి విద్యార్థిని వినూత్మను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐటి డైరెక్టర్ ధనబాలాజీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యా ర్థినీ విద్యార్థులు క్రీడలపై మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామకృష్ణ, డీన్ మోహన కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, రాజు, టి.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధుల నయం

**శ్రీకాకుళం, అక్టోబర్ 29(వార్త):** ఆయు ర్వేదం సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులని నయం అవుతాయని సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్ అన్నారు. అక్టోబర్ 29న తొమ్మిదవ జాతీయ ఆయు ర్వేద దినోత్సవాన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ప్రభు త్వ ఆయుర్వేద వైద్యశాలలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయుర్వేద మూలపురుషుడైన భగ వాన్ ధన్వంతరీ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వైద్యుడు జగదీష్ మాట్లాడుతూ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ధన్తేరాస్, ధన త్రయోదశి రోజున వైద్య దేవుడైన ధన్వంతరి జయంతిగా ప్రతిసంవత్సరం నిర్వహించుకుంటున్నా మన్నారు. ఆయుర్వేద వైద్యం భారతీయ సంస్కృతి, సాంప్రదాయం, జీవన విధానంలో భాగమన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగ చేయడం, జీవన శైలిని క్రమ పద్ధతిలో అవలంబించడం వలన వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండగలరన్నారు. దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదం చక్కటి పరిష్కార మార్గమని చెప్పారు. ఆయుర్వేద మందులు వాడే సమయంలో పత్యం పాటించాలని, వేడి చేస్తాయని అనేది అపోహ మాత్రమేనన్నారు. ఇవి హెర్బల్ ప్రిపరేషన్స్, శరీరంపై ఏ విధమైన సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులని నయం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డు జిల్లా విద్యాశాఖ అధికారి బలివాడ మల్లేశ్వరరావు, ఆయుష్ కాంపౌండర్ జాడ చంద్రశేఖర రావు, కొంక్యాన మురళీ, మురళి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకు ఉల్లాస్

**శ్రీకాకుళం టౌన్, అక్టోబర్29 (వార్త):** మహిళల అక్షరాస్యతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అండర్‌స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా తెలిపారు. జిల్లా స్థాయి ఉల్లాస్ ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక డిఆర్డీఏ మీటింగ్ హాల్ లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వయోజన విద్యపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిం చాలని సూచించారు. వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు ముద్దాడ వెంకటరమణ మాట్లాడుతూ అక్షరాస్యతలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు ఉల్లాస్ దోహదం చేయనుందన్నారు. కార్యక్రమములో సెట్ శ్రీ సిఈఓ ప్రసాదరావు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, ఏపిఓ బాలచందర్ పాల్గొన్నారు.

## యువత దేశానికి ప్రాతినిధ్యం వహించాలి

*** బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు**

*** జాతీయ క్రీడాకారిణి ప్రేమశ్రీకి అభినందన**

**శ్రీకాకుళం, అక్టోబరు 29 (వార్త):** యువత దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు ఆకాక్షించారు. ఐదు సార్లు సపక్ తక్ర క్రీడలో జాతీయ స్థాయిలో ఆడి సత్తా చాటిన సురవపు ప్రేమశ్రీని అభినందించారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కోచ్ అర్జున్ రెడ్డి కృషి, తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే ప్రేమశ్రీ రాణించగలిగారన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని బాకర్ సాహెబ్ పేటలో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో సపక్ తక్ర క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎంతోమంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జీ, శవ్వాన ఉమా మహేశ్వరి శవ్వాన వేంకటేశ్వరరావు, కోచ్ అర్జున్ రెడ్డి, స్థానిక వార్డు టీడీపీ లీడర్లు పార్వ తీశం, మన్మదరావు, వీహెచ్‌పి ధర్మ జాగరణ రాష్ట్ర ప్రముఖ్ సూర్యనారాయణ, అప్పారావు పాల్గొన్నారు.




### రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభంలో
## గుర్తిస్తే చికిత్స సులభం

**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ హర్శవల్లి**

**శ్రీకాకుళం, అక్టోబర్ 29(వార్త):** ప్రారంభ దశలో రొమ్ము క్యాన్సర్ గుర్తిస్తే చికిత్స చేయటం ఎంతో సులభతరం అవుతుంది అని ప్రముఖ వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం శ్రీకాకుళం అధ్యక్షురాలు డాక్టర్ దుంగ హర్శవల్లి అన్నారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం సంయుక్త నిర్వహణలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స చేయటం ఎంతో సులభతరమవుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాన్సర్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రధానమంత్రి ఆయూష్మాన్ భారత్ పథకంలో కూడా క్యాన్సర్ ను చేర్చి ఉచితంగా చికిత్స అందిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. శరీరంలో ఎక్కడైనా వాపు లేదా గెడ్డలు వస్తే సత్వరమే చికిత్స చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో బెస్ట్ క్యాన్సర్‌పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్ణయం మేరకు శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షకీలా సారధ్యంలో సదస్సు, ర్యాలీ చేపట్టామన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళలు క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వక్తలు వివరించారు.. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, శ్రీకాకుళం నగరంలో ఉన్న మహిళా డాక్టర్స్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

### వృత్తి విద్యతో
## ఉద్యోగావకాశాలు

*** వృత్తివిద్య కోర్సులో యువతలో శిక్షణ నైపుణ్యాలు పెంచాలి * శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**




**శ్రీకాకుళం, అక్టోబర్ 29 (వార్త):** ఐటీఐలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు ఉంటాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. యువతకు వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ నైపుణ్యాలు పెంపొందించాలని తెలిపారు. బలగలోని భారతీ ఐటీఐ 40 వార్షికోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. చిట్టి నాగభూషణం సౌమ్యుడని, వివాద రహితుడని కొనియాడారు. ఐటిఐలో చేరిన విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటుగా పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణను అందిస్తుందడం అభినందనీయమన్నారు. అవసరమైన మెలకువలను విద్యార్థు లకు నేర్పిస్తూ ఆ కోర్సులపై పూర్తి పట్టు సాధించేలా చేస్తున్నారని చెప్పారు. అందువల్ల ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో ఐటిఐ విద్యా ర్థులకు అనేక కంపెనీలలో ఉద్యోగాలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఐటిఐ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు వృత్తి విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధా న్యత ఇస్తున్నారని చెప్పారు. ఐటిఐలో అనేక కోర్సులు 10వ తరగతి విద్యార్హతతో రెండు సంవత్సరాల కోర్సు చేసేందుకు, అదేవిధంగా ఒక సంవత్సరం కోర్సు చేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రెండేళ్ల కోర్సు వివరాలు పదోతరగతి విద్యార్హతతతో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్, మెకానిక్, టర్నర్, మెషినిస్ట్, మెకానిక్ మోటర్ వెహికల్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఎఒ కెమికల్, సర్వేయర్, పెయింటర్ కోర్సులు ఉన్నాయన్నారు. అలాగే ఒక్క ఏడాది గల ట్రేడ్లు .. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రాం మింగ్ అసిస్టెంట్, షీట్ మెటల్ వర్కర్, కార్పెంటర్, డ్రెస్ మేకింగ్, డీజిల్ మెకానిక్, ఫైర్ టెక్నాలజీ అండ్ ఇండస్టియల్ సేఫ్టీ మేనేజ్మెంట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు ఐటీఐ చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో అవకాశాలు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, స్టీల్ ప్లాంట్, నావెల్, హిందుస్థాన్ ఏరోనాటికల్స్, డిఆర్‌డిఒ తదితర సంస్థల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఐటిఐ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నేతలు, కార్యకర్తలు, ఐటీఐ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళలను ఆదరించాలి

*** హస్త కళాకారులను ప్రోత్సహించండి**

*** ఎమ్మెల్యే గొండు శంకర్ * హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం**



**శ్రీకాకుళంటౌన్, అక్టోబర్29(వార్త):** భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి రూపమైన ప్రాచీన హస్తకళలను ఆదరించి హస్త కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను మంగళవారం ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కళా నైపుణ్యంతో రూపొందించిన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి అమ్మకాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రాచీన హస్తకళలు భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. హస్త కళాకారులు అత్యంత కళ నైపుణ్యంతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. బెడ్‌షీట్స్, డ్రెస్ మెటీరియల్స్, శారీస్, కళంకారి, ఖాదీ వస్త్రాలు, మంగళగిరి చీరెలు, బ్లౌజ్ మెటీరియల్స్, వరంగల్ టవల్స్, లుంగీలు, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరెలు, చిన్నారుల ఫ్రాక్స్, స్కర్ట్స్, కొండపల్లి బొమ్మలు, లెదర్ బ్యాగ్‌లు, ఇమిటేషన్ జ్యుయెలరీ, కళాత్మక ఆభరణాలు, గృహాలంకరణ వస్తువులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నేతలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రిమ్స్‌లో మెరుగైన సౌకర్యాలు అందజేస్తా

నిత్యం వందలాది మంది రోగులకు వైద్య సేవలు అందజేసే ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అధికంగా సమస్యలు నెలకొన్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని బలగలో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎమ్మెల్యే శంకర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వసతుల కొరత వేధిస్తోందని చెప్పారు. ఆసుపత్రిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, సౌకర్యాలను పూర్తిస్థాయిలో లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేకపోయిందని చెప్పారు. ఆసుపత్రిలో సమస్యలతో పాటు సిబ్బంది కొరత కూడా అధికంగా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బెడ్లు కూడా తగినంత లేకపోవడంతో కొన్నిసార్లు రోగులకు ఒకే బెడ్ పై ఇద్దరికీ వైద్యం చేయాల్సిన అవసరం కూడా వస్తుందన్నారు. ఆసుపత్రి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు వైద్యం అందించే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిమ్స్ ఆసుపత్రికి ఎమ్మెల్యే గొండు శంకర్ 20 సీలింగ్ ఫ్యాన్లు, స్టేడియం కోఆర్డినేటర్ లక్ష్మణరావు 25 సీలింగ్ ఫ్యాన్లు, అందవరపు సంతోష్ వంద ట్యూబ్ లైట్లు, ఆర్కే ఫ్రూట్స్ కృష్ణ, గాంధీ 50 ట్యూబ్ లైట్లు, కే శ్రీనివాసరావు పిఎన్ కాలనీ (కేబుల్ శ్రీను) 10 వాల్ ఫ్యాన్లు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆస్పత్రి ఆర్ఎంవో, ఇతర అధికారులు, సిబ్బంది కూటమి ప్రభుత్వ నేతలు, కార్యకర్తలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413